## అడల్ట్స్ ఓన్లీ!

# భ్రాంతి

విజయవాడ హైవే మీద హైటెక్ బస్ కుదుపులు లేకుండా శరవేగంగా పోతోంది.

బస్‌లో అందరూ నిద్రమత్తులో జోగుతున్నారు.

స్రవంతి మాత్రం నిద్ర పోతున్నట్లు నటిస్తూ ఓరగా తన పక్కన కూర్చున్న యువకుడిని గమనిస్తోంది. స్రవంతికి ఆ యువకుడికి మధ్య సుజిత కూర్చుని తల్లి ఒడిలో తల పెట్టుకుని హాయిగా నిద్రపోతోంది.



ఆ యువకుడు తన చేతిని స్రవంతి నడుం మీద పాకించడానికి నానాతిప్పలు పడుతున్నాడు. అతను ప్రయత్నించినప్పుడల్లా ఎవరో ఒకరు దగ్గడమో లేకపోతే ఎదురుగా వస్తున్న వెహికిల్స్ హెడ్‌లైట్ వెలుగులు రావడమో జరుగుతోంది.

చివరికెలాగైతేనేం తన చేతిని స్రవంతి నడుం మీదకి చేర్చాడు.

నిద్రపోతున్నట్లు నటిస్తోన్న స్రవంతికి అతని చేతి స్పర్శ తగలగానే వళ్ళు జల్లుమంది. జీవితంలో తొలిసారిగా ఓ పరాయి పురుషుడి స్పర్శ ఆమెలో పులకింతను రేపుతోంది.

అతని చేయి కదలడానికి అనువుగా సర్దుకుని కూర్చుంది. దాంతో ఆ యువకుడికి అర్ధమైపోయింది స్రవంతి నిద్ర నటిస్తోందని. ఆమె నుండి గ్రీన్ సిగ్నల్ రావడంతో అతను మరింత రెచ్చిపోయాడు. ఆమె వీణలా మారితే అతను అనుభవజ్ఞుడైన వైణికుడయ్యాడు. అతను ఒక్కో తీగ మీటుతుంటే ఆమె అణువణువులో మోహ సముద్రం ఉప్పొంగిపోతోంది.

గోవింద్ ఉలిక్కిపడి లేచాడు. వళ్ళంతా పూర్తిగా చెమట్లతో తడిసిపోయింది. గుండె వేగంగా కొట్టుకోసాగింది.

స్రవంతి అంత నీచానికి దిగజారిపోతుందా? ఆ ఆలోచనకే గోవింద్ మనసంతా పిచ్చిపిచ్చిగా అయిపోయింది.

స్నేహితురాలి పెళ్లికని స్రవంతి మూడుగంటల క్రితమే అవనిగడ్డ బయలుదేరింది. తానే దగ్గరుండి బస్ ఎక్కించాడు. ఎనిమిదిన్నరకు రావాల్సిన బస్ అరగంట ఆలస్యంగా వచ్చింది. అప్పటికే సుజిత నిద్రపోయింది.

సుజితను ఎత్తుకుని బస్‌లో సీట్ నెంబర్ వెదికాడు. విండో పక్క సీట్‌ని ముందే బుక్ చేసాడు. కానీ ఆ పక్క సీట్‌లో ఓ యువకుడు ఉన్నాడు.

గోవింద్ క్లీనర్‌ని పిలిచాడు.

''ఏంటిది? లేడీస్ పక్కన జెంట్‌కి ఎలా టిక్కెట్ ఇచ్చారు?''

''ఎక్కడో పొరపాటు జరిగి వుంటుంది. దిల్‌సుఖ్‌నగర్‌లో వేరే సీట్‌లోకి మార్చేస్తాన్లెండి'' సర్దిచెప్పడానికి ప్రయత్నించాడు క్లీనర్.

''ఓహో అలాగా, అయితే టిక్కెట్ డబ్బులు వాపస్ ఇచ్చేయ్.
వేరే బస్‌లో వెళతాం'' కఠినంగా అన్నడు గోవింద్.

క్లీనర్‌కి ఏం చేయాలో పాలుపోక డ్రైవర్‌ని తీసుకువచ్చాడు. డ్రైవర్ దిల్‌సుఖ్‌నగర్‌లో సీటు మార్పిస్తానని హామీ ఇవ్వడంతో తనూ మరీ రెచ్చిపోవడం పద్ధతిగా వుండదని తగ్గిపోయాడు.

స్రవంతిని పక్కకు పిలిపించి బోలెడు జాగ్రత్తలు చెప్పాడు.

''దిల్‌సుఖ్‌నగర్‌లో ఆ కుర్రాడిని వేరే సీట్‌లోకి మార్చకపోతే బస్ దిగిపో. వెంటనే నాకు ఫోన్ చేయి. వీళ్ళ అంతు చూస్తాను.''

స్రవంతి తొలిసారిగా భర్తలో కొత్త మనిషిని చూస్తోంది. భర్త తోడు లేకుండా తాను చేస్తున్న తొలి ప్రయాణం ఇది. అయినా ఎవరో అపరిచితుడు, తనకన్నా చిన్నవాడు పక్కన కూర్చున్నందుకే ఇంత రాద్ధాంతం చేయాలా? భర్త మనస్తత్వాన్ని విసుక్కుంది.

భార్య ముఖ కవళికలు చూడగానే గోవింద్‌క్కూడా అర్ధమైపోయింది తను అనవసరంగా ఆమెను కంగారు పెడుతున్నానేమోనని

ఇంటికి వచ్చాడన్న మాటేగానీ గోవింద్‌కు మనసు స్థిమితం లేకుండాపోయింది. ఏదో తప్పు జరగబోతోందనే భయం అతన్ని పట్టి పీడిస్తోంది. అలా ఆలోచిస్తూనే నిద్రలోకి జారుకున్నాడు.

తన మనసులోని ఆలోచనలకు ప్రతిబింబంలా కల కూడా రావడంతో ఇక గోవింద్‌కు నిద్ర కరువైంది. స్రవంతి మీద తనకు పూర్తి నమ్మకమున్నా ఎందుకు తన మనసు ఇలా శంకిస్తోంది?

ఆ సమయంలో ఏడేళ్ళ క్రితం జరిగిన సంఘటన గుర్తుకొచ్చింది.

గోవింద్ నాన్నగారు విజయవాడలో ఉద్యోగం చేస్తున్న రోజుల్లో గోవింద్‌కి హైదరాబాద్‌లో ఒక కంపెనీలో ఇంటర్వ్యూ రావడంతో విజయవాడ నుండి హైటెక్ బస్‌లో బయలుదేరాడు.

పక్క సీట్‌లో ఓ అందాలరాశి. తన అదృష్టానికి మనసులోనే మురిసిపోయాడు.

అసలే చలికాలం. ఎవరికి వారు విండోలు క్లోజ్ చేసుకుని హాయిగా నిద్రలోకి జారుకుంటున్నారు.

గోవింద్‌కి నిద్ర రావడంలేదు. చాలా అనీజీగా వుంది. అసలే ఆడవాసన. శరీరంలోని నరాలన్నీ టెన్షన్‌గా వున్నాయి.

## A జోక్స్

### హ్యాండ్

''నువ్ సుబ్బారావ్‌తో కాలు జారేవ్ కదా! మరి అప్పారావ్‌నెలా చేసుకున్నావ్?'' అడిగింది సరళ.

''ఆ సుబ్బారావ్ మోసగాడులే. అవసరం తీరేక నాకు హ్యాండిచ్చాడు'' బాధగా చెప్పింది కమల.

★★★

### కట్నం

''మొన్న పెళ్లి చూపుల్లో అమ్మాయి బాగున్నప్పటికీ నచ్చలేదని వచ్చేశావట ఎందుకూ? కట్నం తక్కువనా?''

''కాదు. కట్నం కూడా బాగానే ఇస్తానన్నారు''

''ఎంత?''

''నెల ఒక్కంటికి లక్ష చొప్పున మొత్తం మూడు లక్షలు''

**-నభోమణి (సికింద్రాబాద్)**

గంట ప్రయాణం తర్వాత ఆ యువతి గోవింద్‌ని పలకరించింది. తంతే బూరెల బుట్టలో పడటమంటే ఇదేనేమో మనసులోనే అనుకున్నాడు. ఆమెని మాటల్లోకి ఎలా

**పులగం శ్రీబాబు**

దింపాలా అని తెగ ప్లాన్స్ వేస్తున్నాడు గోవింద్.

''ఏం చేస్తుంటారు మీరు?''

గోవింద్ చెప్పాడు.

ఆమె తన గురించి కూడా చెప్పింది. ఆమె హౌస్‌వైఫ్ అని చెప్పగానే గోవింద్‌కి మరీ ఆనందమనిపించింది. సరసంలో అనుభవం వుంటుంది కాబట్టి హేపీగా ప్రొసీడ్ అయిపోవచ్చును.

ఇద్దరూ చాలాసేపు మాట్లాడుకుంటూనే వున్నారు.

ఎలా జరిగిందోగానీ ఆమె గోవింద్‌మీదకి వరిగింది. గోవింద్‌లో మగతనం విజృంభించింది. ఛాన్స్ మిస్ చేసుకోదలచుకోలేదు.

గోవింద్‌కి కొత్తకొత్తగా వుంది. ఆమెకి మత్తుమత్తుగా వుంది. తొలిసారిగా ప్రకృతిని చూస్తున్న ఫీలింగ్ కలిగింది. ఎవరెస్ట్ శిఖరాలు, దక్కన్ పీఠభూములు, అందమైన పచ్చికబయళ్ళు, లోయలు, సముద్రాలు...ఇలా ఎన్నెన్నో గోవింద్ కళ్లముందు కనిపిస్తున్నాయి. స్వర్గానికి లిఫ్ట్‌లో వెళ్తున్న ఫీలింగ్ ఇద్దరికీ కలుగుతోంది.

నిద్రతప్ప వాళ్లిద్దరినీ కాలం కూడా వేరు చేయలేకపోయింది. ఇద్దరి పరిస్థితి ఎలా వుందంటే బస్‌లో ఎవరూ లేకుంటే మన్మధ సామ్రాజ్యాన్ని ఏలేసేవారు.

చాలాసేపటికిగానీ ఇద్దరూ నిద్రపోలేదు. మధురానుభూతులతో నిండిన మత్తులో గోవింద్ గాఢనిద్రలోకి జారు

# టీనేజ్ అబార్షన్లకు కారకులెవరు?

అమెరికాలాంటి పాశ్చాత్య దేశాల సంగతి తీసుకుంటే అక్కడ టీనేజ్ అబార్షన్లు, చైల్డ్ బర్త్‌లు సర్వసాధారణం అని బీబీసీతోసహా ప్రముఖ ఛానెల్స్, వార్తాపత్రికలు చెబుతూనే వున్నాయి.

పాశ్చాత్య సంస్కృతే అంత అని మనం ఈసడించుకోవచ్చుగానీ కర్మభూమిగా పేరుగాంచిన మన భారతదేశంలో కూడా ఈ సంస్కృతి శరవేగంతో వచ్చేస్తోంది.

ప్రముఖ నగరాల్లోని హాస్పిటల్స్ తాలూకు కాన్ఫిడెన్షియల్ సమాచారం ప్రకారం గత పది సంవత్సరాలుగా టీనేజ్ అబార్షన్స్ దాదాపు పదింతలు పెరిగినట్లుగా తెలుస్తోంది.



పదమూడేళ్ళ వయస్సు నుంచీ పందొమ్మిది సంవత్సరాల దాకా టీనేజ్ అంటారు. ఇది ఓ విధంగా గొంగళి పురుగు, సీతాకోక చిలుకగా మారేలాంటి దశ. ఈ దశలో మానసిక భావ సంచలనం చాలా ఎక్కువగా వుంటుంది. ఓ విధంగా యవ్వనంలో చాలా కీలకమైన దశ ఇది. నిజానికి టీనేజ్‌లో పుట్టేది లవ్ కాదు ఆకర్షణ. తీవ్రమైన సెక్స్ వాంఛలనే టీనేజ్‌లో లవ్ అనుకోవడంతో పతనం మొదలవుతుంది. ఈ దశలో వారి మనస్సు కల్లోల సముద్రంలా వుంటుంది. ఎమోషనల్ ఫ్రీక్వెన్సీ తీవ్రమైన స్థాయిలో వుంటుంది. ఆ కారణంగా ఆపోజిట్ సెక్స్ అంటే అమ్మాయి లేక అబ్బాయి ఏమాత్రం తమపట్ల ఆసక్తి చూపించినా దాన్నే లవ్ అనుకుంటారు.

అటువంటి కాలంలో ఈ ఎమోషనల్ డిస్టర్బెన్స్ చాలా ఇబ్బంది పెడుతుంది. అదృష్టవశాత్తు కొద్దిమంది దీన్ని అధిగమించి తమ శక్తిసామర్థ్యాలను చదువుమీదనో, సంగీతం, నాట్యం, క్రీడలులాంటి పాజిటివ్ అంశాలమీదకు మళ్లిస్తారు. ఎక్కువమంది మాత్రం ఈ టీనేజ్ మాయాజాలానికి లోబడిపోతారు. అక్కడనుంచి వాళ్ళ జీవితంలో ప్రేమ, లవర్స్, పార్కులు, సినిమాలకు ఇచ్చిన ప్రాధాన్యత వాళ్ళ భవిష్యత్తు గురించి ఆలోచించేందుకు ఇవ్వరు. దీనికితోడు ఈనాటి సామాజిక పరిస్థితులు దీన్ని మరింతగా ప్రేరేపిస్తున్నాయి.

టీనేజ్‌లో యువతీ యువకులు తప్పుద్రోవ పట్టటానికి మరో ముఖ్యమైన అంశం తల్లిదండ్రుల పెంపకం. నేటి సామాజిక పరిస్థితుల్లో జీవనవేగం పెరిగినమాట వాస్తవమే అయినా తల్లిదండ్రులు తమ బిజీల్లో పడి పిల్లలను నెగ్లెక్ట్ చేయటం ముఖ్యకారణం. వాళ్ళకు సర్వం అమర్చిపెడుతున్నాంగా అనుకోవటం తప్పు. ఎదిగే వయస్సులో పిల్లలకు ఎన్నో ఇబ్బందులు వుంటాయి. అవి శారీరకం కావచ్చు, మానసికం కావచ్చు. వాటిని తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలలోని భయాందోళనలను, టెన్షన్లనూ దూరం చేయాల్సిన బాధ్యత వుంది. దానికోసం తమ పిల్లల పట్ల ఆప్యాయతతో, ఓర్పుతో వ్యవహరిస్తూ మంచి కమ్యూనికేషన్ కలిగి వుండటం అత్యంత అవసరం.

చివరగా చెప్పుకుంటే జ్ఞానం లేని పసివాడు నిప్పుదగ్గరకు వెళుతుంటే పెద్దవాళ్ళు ఏవిధంగా నిరోధిస్తారో అదేవిధంగా పిల్లలు ప్రలోభాలకు లోనయ్యి, తప్పటడుగులు వేస్తే జరిగే దుష్పరిణామాలను గురించి వారికి అర్థం అయ్యే రీతిలో సహనంతో బోధించాలి. దండనతోకానీ, తొందరపాటుతనంతో కానీ తల్లిదండ్రులు ప్రవర్తిస్తే పరిస్థితి మరింత విషమిస్తుంది. అవగాహనతో, విచక్షణతో తల్లిదండ్రులు తమ పిల్లలతో కమ్యూనికేషన్ డెవలప్ చేసుకుంటే ఎటువంటి పరిస్థితుల్లోనూ వాళ్ళు తప్పుద్రోవ పట్టటం జరగదు.

**-శివకుమార్**

కున్నాడు. లక్ష్మీకాపూల్ వచ్చిందని క్లీనర్ తట్టి లేపేవరకూ మెలకువ రాలేదు.

పక్కన ఆమె లేదు. ముందు స్టేజ్‌లో కామ్‌గా దిగిపోయుండాలి.

ఆ తర్వాత ఇంటర్‌వ్యూలో సెలెక్ట్ కావడం, హైదరాబాద్‌లోనే సెటిల్ కావడం జరిగింది. కానీ ఎన్నడూ ఆమె గోవింద్‌కి తారసపడలేదు.

తాను అడ్వాన్స్ అయినట్టుగానే ఆ యువకుడు కూడా అడ్వాన్స్ అయితే? స్రవంతి ఎంతసేపు రెసిస్ట్ చేయగలదు? ఈపాటికి ఏం జరిగుంటుంది? ఉద్రేకాన్ని ఆపుకోలేక ఏ లాడ్జికో వెళ్లలేదుకదా?

తెల్లారేవరకూ సిగరెట్ మీద సిగరెట్ లాగిస్తూ అలా ఆలోచిస్తూనే వున్నాడు.

బస్ అవనిగడ్డ చేరుకునేసరికి ఆరు అవుతుంది. ఆరున్నర కాగానే మామగారి నెంబర్‌కి డయల్ చేసాడు. ఫోన్ రింగవుతోంది.

''నమస్కారం మామయ్యా! స్రవంతి క్షేమంగా చేరిందా?'' అడిగాడు గోవింద్.

''ఇంకా రాలేదు గోవింద్. మేమూ అమ్మాయి కోసమే చూస్తున్నాం. ఏమైనా చెప్పడం మరిచావా?'' అటునుండి మామగారి ప్రశ్న.

''అబ్బే...ఏం లేదండీ. బయలుదేరేటప్పుడు పాపకి వంట్లో బాగాలేదు. ఎలా వుందో కనుక్కుందామని'' నోటికొచ్చిన అబద్ధంచెప్పి ఫోన్ పెట్టేసాడు.

ఇంటి ఎదురుగానే బస్టాప్. ఇప్పటివరకూ ఇంటికి చేరలేదంటే నా అనుమానం నిజమే అయ్యుంటుంది. ఖచ్చితంగా స్రవంతిని వాడు ఏ లాడ్జికో తీసుకుపోయుంటాడు.

మళ్ళీ అరగంట తరువాత ఫోన్ చేసాడు. ఈసారి లైన్‌లో అత్తగారు. స్రవంతి ఇంకారాలేదని చెప్పగానే ఇంకేం మాట్లాడకుండా ఫోన్ పెట్టేసాడు గోవింద్.

ఇక ఆగలేకపోయాడు. వెంటనే తనూ వెళ్లాలని నిర్ణయించుకున్నాడు. ఆటోలో రైల్వేస్టేషన్‌కు వచ్చేసాడు. అదృష్టంకొద్దీ గోవింద్‌కి వెంటనే ట్రైన్ దొరికింది. విజయవాడలో దిగగానే బస్ రెడీగా వుంది. అవనిగడ్డ చేరుకునేసరికి సాయంత్రమై పోయింది.

గేటు తీసుకుని లోపలికి వెళ్లాడు. ఇంటికి తాళం వేసుంది. గోవింద్‌కి చాలా ఆశ్చర్యంగా వుంది.

''వాళ్లిద్దరూ లాడ్జిలో వుండగా ఏ పోలీస్ రైడింగో జరిగుంటే విడిపించడానికి వెళ్ళలేదుకదా?''

గోవింద్ రావడం చూసి ఎదురింట్లో వుండే సుభద్రమ్మగారు వచ్చారు.

''అంతా ఎక్కడికి వెళ్లారు?'' ఆత్రంగా అడిగారు.

''పాపకి విరోచనాలు, వాంతులూనట. హాస్పిటల్‌లో వున్నారు.''



జపాన్ ఫ్యాషన్ డిజైనర్ యూమీ కసూరా మిలీనియం పెళ్లి కూతురి కోసం ప్రత్యేకంగా కట్ వర్క్‌తో డిజైన్ చేసిన శాటిన్ గౌన్

ఆమె చెప్పిన వివరాల ప్రకారం హాస్పిటల్‌కి వెళ్లాడు.

గోవింద్‌ని చూడగానే మామగారు కంగారు పడిపోయి ''మీకీ విషయం ఎలా తెలిసింది?'' అడిగారు.

బెడ్‌మీద పాప నిస్త్రాణగా పడి వుంది. సెలైన్ బాటిల్స్ ఎక్కిస్తున్నారు.

బెడ్ పక్కన కూర్చుని స్రవంతి ఏడుస్తోంది. గోవింద్ స్రవంతి దగ్గరకు వెళ్లి నిలుచుకున్నాడు.

మొదట ఒకింత ఆశ్చర్యపోయినా తర్వాత గోవింద్‌ని గట్టిగా పట్టుకుని రోదించసాగింది.

''ఏమైంది?'' భార్యను ఊరడిస్తూ అడిగాడు.

''బస్‌లో సగం దూరం రాగానే పాపకు వాంతులు ప్రారంభమయ్యాయి. తర్వాత విరోచనాలు. నాకేం పాలుపోలేదు. రమణ ఉండబట్టి సరిపోయింది. లేకపోతే పాప మనకి దక్కి వుండేది కాదు'' ఏడుస్తూ చెప్పింది.

''రమణ ఎవరు?'' గోవింద్ ముఖంలో క్వశ్చన్ మార్క్.

''బస్‌లో నా పక్కన కూర్చున్న అబ్బాయి. ఎంబిబిఎస్ చదువుతున్నాడట. తను దారిలో బస్ ఆపించి టాబ్లెట్స్ తీసుకుని పాపచేత మింగించాడు. ఇక్కడ దిగుతూనే హాస్పిటల్లో అడ్మిట్ చేయించి తనే వెళ్లి అమ్మావాళ్ళని తీసుకొచ్చాడు. సమయానికి చేర్చబట్టి పాప తెప్పరిల్లింది'' స్రవంతి చెప్పుకుంటూ పోతుంది.

గోవింద్ ముఖంలో కత్తివాటుకు నెత్తురుచుక్క లేదు. వాళ్ళందరి మధ్యలో తనో మరుగుజ్జులా ఫీలయ్యాడు.

''ఛీ...ఎంత నీచంగా ఆలోచించాడు? తను తప్పు చేసాడని, మిగతావారు కూడా అలా చేస్తారని ఎంత తక్కువగా ఊహించుకున్నాడు. సంసారం క్షీర సముద్రం లాంటిది. భార్యాభర్తల మధ్య అన్యోన్యతవల్ల అమృతం పుడుతుంది. అసూయ, అనుమానాలవల్ల హాలాహలం పుట్టి, మొత్తం సంసార సముద్రాన్నే అల్లకల్లోలం చేస్తుంది'' ఎవరో మహానుభావుడు చెప్పిన మాటలు గుర్తొచ్చాయి.

రూమ్ బయట కూర్చున్నాడు.

భార్యను అనుమానించాననే బాధ అతని మనసును రంపంలా కోసేస్తోంది. చంద్రునిలో మచ్చలా అది కలకాలం అతన్ని వెంటాడుతూనే వుంటుంది.

★

## మాస్టర్ డిగ్రీల స్పెర్మ్ బ్యాంక్

కృత్రిమ గర్భధారణ పద్ధతులు వచ్చాక స్పెర్మ్ బ్యాంకుల సంఖ్య పెరిగింది. పురుషుల నుంచి ఇంద్రియాన్ని సేకరించే సమయంలో బ్లడ్‌గ్రూప్, వయస్సు, ఆరోగ్యం తదితర అంశాల ప్రాతిపదికగా సేకరణ జరుగుతుంది. అయితే ఈ మధ్య చైనాలో ప్రారంభించిన స్పెర్మ్ బ్యాంక్ ఒకటి తమ స్పెర్మ్‌బ్యాంక్‌లో వీర్యం ఇవ్వాలంటే ఆ దాత తప్పనిసరిగా మాస్టర్ డిగ్రీ పొంది వుండాలని కండిషన్ విధించింది. దాంతో పేపర్లలోనూ, మేధావుల్లోనూ తీవ్ర గందరగోళం చెలరేగింది. ఈ విధమైన కండిషన్ విధించటం మానవ హక్కుల ఉల్లంఘన అనేది వాళ్ళ వాదం. 'మేధావులతోపాటుగా, సామాన్యులకూ జీవించే హక్కు వుంది' అన్న నినాదాలు మిన్నుముట్టాయి. సైంటిఫిక్‌గా తీసుకుంటే దీనంత బేహార్సు కండిషన్ ఇంకొకటి వుండదని ఓ సీనియర్ మెడికల్ ప్రొఫెసర్ అన్నారు. ''బాగా చదువుకున్నంత మాత్రాన మాస్టర్ డిగ్రీలు వున్నంత మాత్రాన ఆ వ్యక్తి అత్యంత నాణ్యతాయుతమైన వీర్యం కలిగి వుంటాడన్నది కేవలం వట్టి భ్రమ మాత్రమే. జెనెటికల్‌గా చూస్తే ఓ వ్యక్తి వీర్యం నాణ్యత అతని బ్లడ్‌గ్రూప్, ఆరోగ్యం, వయస్సు, వంశపారంపర్య లక్షణాల మీద ఆధారపడి వుంటుందని కానీ అతని చదువుమీద కానీ మాస్టర్ డిగ్రీ మీద కానీ అస్సలు వుండదు'' అంటున్నారు తీవ్రమైన ఆగ్రహంతో పరిశోధకులు. చైనాలో ఈమధ్యనే సరికొత్తగా స్పెర్మ్‌బ్యాంకులు ఎక్కువగా వెలుస్తున్నాయి. అందుకు కారణం ఏమిటంటే ఇటీవల ఎక్కువగా స్త్రీలలో వంధ్యత్వ కేసులు నమోదు అవుతున్నాయి. ఆ కారణంగా ఈ విధమైన తుగ్లక్ కండిషన్లు స్పెర్మ్ బ్యాంకులు పెడుతున్నాయి.

- శివ